


# స్టేటస్....

"హలో అత్తయ్యా! హాయ్ మామయ్యా! హౌ ఆర్యూ?" అన్నమాటలు విని సోఫాలో కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్న కావేరి, మోహన్‌రావులు తలతిప్పి వాకిలి వైపు చూశారు. ఎదురుగా కావేరి అన్నకొడుకు చంద్రశేఖర్. అల్లుణ్ని చూడగానే "రా... రా... చంద్రం" అంటూ సాదరంగా ఆహ్వానించింది కావేరి.

"ఏంటి అల్లుడూ? చెప్పకుండా వచ్చావు?" అంటూ పలకరించాడు మోహన్‌రావు, సోఫాలో తన ప్రక్కనే కూర్చుంటున్న చంద్రంతో.

"చెప్పడానికి టైం లేదు మామయ్య... మొన్ననే దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చాను. వస్తూనే నాన్న ఒకటే పోరు... రెండు సంబంధాలు చూశారట. ఏదో ఒకటి ఫిక్స్ చేసుకోవాలట. అందులో ఒకటి విజయవాడ సంబంధం. విజయవాడ అంటూనే ఎగిరి గంతేసాను. నిన్ను, అత్తయ్యను చూడొచ్చుకదాని! వెంటనే రైలెక్కి ఇలా వచ్చేశాను!" అంటూ చంద్రం కావేరి వైపు తిరిగి "అత్తయ్య ఎప్పుడూ విజయవాడ రావెందుకు? అని అడిగేదానివి కదా! అందుకే ఇప్పుడొచ్చాను. వారం రోజులుంటాను. నీతో అన్ని రకాల వంటలు చేయించుకుని తినాలని ఉంది. అలాగే వారంరోజులూ విజయవాడ, చుట్టు ప్రక్కల ప్రదేశాలన్ని చూసొద్దాం! ఓకే!" అన్నాడు.

చంద్రం కావేరి అన్న జగన్నాథం కొడుకు. మూడేళ్ల క్రితం ఇంజనీరింగ్ పూర్తిచేసి, దుబాయిలో ఒక ఫేమస్ అయిల్ డ్రిల్లింగ్ కంపెనీలో ఇంజనీర్‌గా చేరాడు. మూడు, నాలుగు నెలలకోసారి ఇండియా వచ్చి వెళ్తూ ఉంటాడు. జీతంకూడా బాగానే వస్తుంది. కావేరికి చంద్రమంటే చాలా ఇష్టం. అసలు డబ్బు బాగా ఉన్నవాళ్లంటే కావేరికి చాలా అభిమానం.

ఎమ్. రాజేశ్వరి

మోహన్‌రావు ఓ బట్టల కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కావేరిని పెళ్లాడిన కొత్తలో మోహన్‌రావు ఒక చిన్న ఉద్యోగిగా ఆ కంపెనీలో చేరాడు. కావేరి ప్రోద్బలంతోనే బాగా శ్రమించి తను ఇంతవాడయ్యాడు. అందుకే కావేరి మాట జవదాటడు. కావేరి ఆశకు కళ్లెం వేయలేక పోతున్నాడు. మోహన్‌రావుకు ఇద్దరు కూతుళ్లు. ఇద్దరికీ పెళ్లిళ్లు చేశాడు. కావేరికి చంద్రంను తనింటి అల్లుడిని చేసుకోవాలని చాలా ఆశగానే ఉండేది. కాని ఇద్దరూ చంద్రం కంటె పెద్దవాళ్లె అవ్వడంతో ఊరకుండి పోయింది. మోహన్‌రావు ఈ మధ్యనే సొంతఇల్లు కూడా కట్టుకున్నాడు. ఉన్నదానితో తృప్తి పడేరకం.

"బాగా ఆకలిగా ఉంది. అన్నం వడ్డించు అత్తయ్యా!" అంటున్న చంద్రం మాటలకు ఏదో ఆలోచిస్తున్న కావేరి ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది. వెంటనే "పద అల్లుడూ! కాళ్లు కడుక్కుని రా!" అరగంటలో వంట సిద్ధం చేస్తాను" అంటూ వంటింటిలోకి పరుగెత్తింది.

చంద్రంకిష్టమని వంకాయ కూర, పాయసం వండి వడ్డిచ్చింది. "వంకాయకూర కారం తక్కువగా కమ్మగా ఉంది అత్తయ్యా! పాయసం సూపర్" అంటూ లొట్టలేస్తూ భోంచేశాడు చంద్రం.

భోజనాలయ్యాక గదిలో మంచం సర్దుతూ "చంద్రం నీవిక్కడ పడుకో... రేపుదయం లేవగానే మన ప్రొగ్రాం గురించి ఆలోచిస్తాం" అంటూ కావేరి తనగదిలోకి వెళ్లింది.

గదిలో మంచంమీద కూర్చొని ఏదో ఫైల్స్ చూసుకుంటున్నాడు మోహన్‌రావు.

"ఏమండి మీరు ఓ వారంరోజులు ఆఫీసుకు సెలవు పెట్టాలి" అంది కావేరి ప్రక్కనే కూర్చుంటూ.

"ఎందుకూ?" అన్నాడు మోహన్‌రావు తల తిప్పకుండానే.

"ఎందుకేమిటి? వాడిందాకనే అన్నాడు కదా... అన్నీ ప్రదేశాలు చూసొద్దాం అని, అందుకే రేపు మీరు ఒక కారు బుక్ చెయ్యాలి. అన్నట్లు ఏ.సి.కారు బుక్ చెయ్యండి. వాడికి ఈ ఎండలు పడవు." అంది కావేరి.

"ఏ.సి. కారా! అంటే మాటలా" అదిరిపడ్డాడు మోహన్‌రావు.

"మీకేం తెలీదు. వాడి దగ్గర మనం లేనివాళ్లలాగా ప్రవర్తించాలా ఏమిటి! వాడి స్టేటస్ తగ్గట్టే మనమూ ఉండాలి" అంటూ నిద్ర కురికింది కావేరి.

ఫైల్స్ ప్రక్కన పెట్టి ఆలోచించసాగాడు మోహన్‌రావు. కావేరి ఎందుకిలా ఆలోచిస్తుంది. ఏ.సి.కారంటె వారంరోజులకి పదిహేను వేల దాకా రెంట్ వస్తుంది. పై ఖర్చులు ఎన్ని వస్తాయి. ఎంత దుబారా చేస్తుంది.

ఆర్నెల్ల క్రితం తన ఒక్కగానొక్క చెల్లి భర్త ప్రకాష్‌కు కాన్సర్ వచ్చి హస్పటల్లో అడ్మిట్ చేసినప్పుడు డబ్బవసరమై ఎలాగైనా పాతికవేలు సర్దమని అడిగితే ఎంత మెత్తగా తిరస్కరించింది కావేరి.

## సూపర్‌కిడ్ హర్షవర్ధన్!



సృజనాత్మకత ఉంటేనే చిత్రకారుడు రాణిస్తాడు. తన కుంచెతో ఎన్నో కళాఖండాలు సృష్టిస్తూ, చిరుప్రాయంలోనే చిత్రకళలో రాణిస్తున్న 11ఏళ్ల హర్షవర్ధన్ వైజాగ్‌లోని కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నాడు. చిత్రకళలో ఈ బాలుని ప్రతిభను గుర్తించిన సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సి.సి.ఆర్.టి) న్యూఢిల్లీ, టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేసింది. కళాశాల విద్యాభ్యాసం పూర్తయేవరకు ప్రతినెలా రూ.400 స్కాలర్‌షిప్ సిసిఆర్‌టి చెల్లిస్తుంది. ఇటీవల నర్సిపట్నంలో హర్షవర్ధన్ చిత్రాలపై 'వన్‌మాన్‌షో' ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర అటవీశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించి, 'సూపర్ కిడ్-2001' అవార్డును బహూకరించారు. ఈ షోను పసిమొగ్గ కల్చరల్ అసోసియేషన్ నిర్వహించింది. ఇంకా ఫౌండేషన్ ఫర్ గ్లోబల్ పీస్ అండ్ ఎన్విరాన్‌మెంట్, యునైటెడ్‌నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం, నేషనల్



హర్షవర్ధన్ చిత్రించిన రామకృష్ణ బీచ్(విశాఖ)

మ్యూజియం ఆఫ్ ఎత్నాలజీ(టోక్యో) లాంటి అంతర్జాతీయ అవార్డులు కైవశం చేసుకున్నాడు. ప్రకృతి సౌందర్యం, దైనందిన జీవితంలోని సంఘటనల ఆధారంగా చిత్రాలు వేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాడు. 'బస్టాండు, తుఫాను, వినాయక నిమజ్జనం, మా ఊరు, అడవి, నిజమైన స్నేహం' తదితర చిత్రాలు హర్షవర్ధన్‌కు చిత్రకారునిగా నిలిపాయి.

పార్వతి మోహన్‌రావుకు ఏకైక చెల్లెలు. వాళ్లు విజయవాడ దగ్గరలోని ఒక పల్లెలో నివాసముంటున్నారు. పార్వతి భర్త ప్రకాష్ మామూలు రైతు. సుధాకర్ వాళ్ల కొడుకు. అదే ఊళ్లో చిన్న అంగడి పెట్టుకొని జీవిస్తున్నాడు. ప్రకాష్ వ్యవసాయం అభివృద్ధి చేసుకుంటూ ఉన్నంతలో హాయిగానే ఉండేవాళ్లు. డబ్బు అవసరమెప్పుడు వచ్చినా తన అన్నను ఒక్కరోజు కూడా చెయ్యిచాచి అడగలేదు పార్వతి. కాని తన భర్త కాన్సర్ వాత పడ్డాక

తమకున్న ఆస్తి అంతా అమ్మేసి వైద్యం చేయించింది. ఇంకా అవసరమై తన అన్న ఇంటికొచ్చి దీనంగా అడిగింది పాతికవేలుంటే సర్దమని. మోహన్‌రావు డబ్బు సర్దడానికి చూశాడు. కావేరి పడనివ్వలేదు. తెలివిగా అంది పార్వతితో "మా దగ్గర డబ్బు లేదొదినా! మొన్ననేగా రెండో అమ్మాయి పెళ్లి చేశాము. పెళ్లికి చేసిన అప్పు ఇంకా ఉంది. కావాలంటే ఈ ఐదువేలు పట్టుకెళ్లు" అంటూ బీరువాలోంచి డబ్బు తెచ్చిచ్చింది. ఆ తరువాత వారంరోజులకే సరైన వైద్యం లేక చనిపోయాడు ప్రకాష్.

భర్తను పోగొట్టుకొని, ఉన్న ఆస్తిని పోగొట్టుకొని, తన కొడుకుతో ఎలా జీవితం గడుపుతుందో ఒకసారెళ్లి చూసోస్తానంటే "మీరు అక్కడ డబ్బు సర్దుబాటు చేసే చర్యలు ఏమి చెయ్యొద్దని హెచ్చరించి పంపిన కావేరిపై కోపం తెచ్చుకున్నాడే తప్ప ఏమి చెయ్యలేకపోయాడు.

నెల క్రితం పార్వతి, కొడుకు సుధాకర్ కావేరి వద్దకొచ్చి "అత్తయ్యా! ఏదైనా వ్యాపారం చేసుకుంటాను, డబ్బు కాస్త సర్దండి. బ్రతకడానికే కష్టంగా ఉంది!" అని ఎంత దీనంగా వేడుకున్నాడు.

"ఇప్పుడు మావద్ద ఏమీలేదు. బయట ఎక్కడైన ప్రయత్నం చెయ్యమని మీ మామయ్యతో చెబుతాను. సర్దుబాటైతే పంపుతాను" అంటూ మెత్తగానే వెనక్కి పంపింది.

ఇప్పుడు వాళ్లన్నయ్య కొడుకు వస్తే ఎంత హంగామా చేస్తుంది. పాతికవేలు ఖర్చుకు వెనకాడుట లేదు. ప్చ్... అంటూ బాధగా నిట్టూర్చి తానూ నిద్రపోయాడు.

000

"కారు రెడీ, కావేరీ త్వరగా కానివ్వు" అన్న మోహన్‌రావు మాటలకు "ఇదిగో వస్తున్నానండి, చంద్రం త్వరగా సూట్‌కేస్ సర్దు" అంటూ కారువైపు నడిచింది కావేరి. "నేను రెడీయే అత్తయ్యా!" అంటూ చంద్రం వచ్చి కారులో కూర్చున్నాడు. కారు బయలుదేరింది.

ప్రయాణంలో కావేరి, చంద్రం ఒకటే సంభాషణలు, నవ్వులూను. మోహన్‌రావు వాళ్ల ఆనందంలో పాలుపంచుకోలేక పోతున్నాడు. ఎక్కడికెళ్లినా ఈ ప్రదేశాలు చాలా బాగున్నాయంటూ ఆనందంగా చూస్తున్నాడు చంద్రం. వాడి స్టేటస్‌కు తగ్గట్టు ఉండాలంటూ కావేరీ అన్నిచోట్లా ఏ.సి.హోటళ్లు, ఏ.సి.రూంలే తీయించింది. వారం తరువాత వైజాగ్ నుంచి తిరుగు ప్రయాణంలో ఉన్నారు.

"అరకు చాలా బాగుందత్తయ్యా! ఈసారి విజయావాడొస్తే మళ్లీ వెళ్లాలి" అన్నాడు చంద్రం.

మధ్యాహ్నానికి విజయవాడ చేరారు. తరువాత రోజే చంద్రం హైదరాబాద్ బయలుదేరాడు. వెళ్లేటప్పుడు "అత్తయ్యా! మామయ్యా! మీరోసారి హైదరాబాద్ రావాలి" అని ఆహ్వానించాడు. కావేరి ఖరీదైన బట్టలు కూడా పెట్టి ఇచ్చింది చంద్రం వెళ్లేటప్పుడు.

000

మూణ్ణెళ్ల తర్వాత మోహన్‌రావుకు కంపెనీ తరుపున హైదరాబాద్ వెళ్లే అవకాశం వచ్చింది. కావేరినీ తీసుకుని హైదరాబాద్ బయలుదేరాడు. నాలుగురోజులు క్రితమే దుబాయి నుంచి వచ్చిన చంద్రం వాళ్లను సాదరంగానే ఆహ్వానం పలికాడు. తన అన్నయ్యకూడా కావేరీని ప్రేమగానే పలుకరించాడు. పార్వతిని తనూ ప్రేమగా పలుకరించితే ఎంత అసూయపడేది కావేరీ అనుకున్నాడు మోహన్‌రావు.

"కావేరీ ఎప్పుడో పదేళ్ల క్రితం నీవు హైదరాబాద్ వచ్చావు. ఇప్పుడు బాగా డెవలప్ అయింది. మీరు చంద్రంతో అన్నీ చూసి రండి" అన్నాడు కావేరీ అన్నయ్య.

పడుకోబోయే ముందు చంద్రం వచ్చి "అత్తయ్యా రేపు మామయ్య ఆఫీసు పని చూసొచ్చిన తరువాత కారొకటి బుక్ చేసుకుని వస్తాను. రోజుకో ప్లేస్ చొప్పున చూసొద్దాం" అన్నాడు.

"నీవే ఓ కారు కొనాల్సిందల్లుడూ" అంది కావేరీ నవ్వుతూ.

"ఎందుకత్తయ్యా, నేనసలు హైదరాబాద్ లోనే ఉండను. నాన్నకు డ్రైవింగ్ రాదు. అందుకే నా పెళ్లయ్యాక కొంటాను" త్వరలోనే ఏదో సంబంధం ఖాయం చేసుకుంటున్నట్టు మాటల మధ్యలో ఇదివరకే చెప్పాడు చంద్రం.

ఐదురోజుల తర్వాత అన్నీ ప్లేసెస్ చూసొచ్చారు. సైట్‌సీయింగ్ ముగించుకొని కారు దిగారు ముగ్గురూ. చంద్రం కారు బిల్లు తీసుకుని మోహన్‌రావు చేతిలో పెట్టాడు. ఇదేంటబ్బా అని ఆశ్యర్యపోయాడు.

మోహన్‌రావుకు టూరంతా గుర్తుకువచ్చింది. చంద్రం విజయవాడ వచ్చి వెళ్లినప్పుడుగాని, హైదరాబాదంతా చూపిస్తున్నప్పుడుగాని ఎక్కడా వంద రూపాయలు ఖర్చుపెట్టిన గుర్తులు లేవు. మరి కావేరి ఏంటి! వాడి స్టేటస్‌కు తగ్గట్టు మనం ఖర్చుపెట్టాలి అంటుంది. మరీ చంద్రం మన స్టేటస్‌కు తగ్గట్టు ఖర్చుపెట్టకూడదా!

## ఇంకెన్నాళ్లు సహిస్తావు, ఐశ్?



అంటున్నారు చూపరులు. మొదట్లో-అంటే 'హమ్ దిల్ దే చుకే సనమ్' చిత్రంలో ప్రారంభమైన ప్రేమాయణం నేటి వరకూ సాగుతూనేవుంది ఐశ్వర్యారాయ్-సల్మాన్‌ఖాన్ల మధ్య. ఓ సారి కారు కొని బహూకరించాడనీ, అందులో అతన్నెక్కించుకోకుండానే చాలా దూరం వెంట పరుగెత్తించుకుని తరువాత శాంతించింది ఐశ్-అని ఓ వార్త వచ్చింది. ఆటు పైన ముంబయిలోని ఓ పోష్ లొకాలిటీలో చూడచక్కని భవనం కానుక చేశాడన్నారు. ఆ తరువాత ఎవరో ఐశ్‌ను అభిమానిస్తున్నానంటే, అతన్ని అనుకోకుండా కలిసినప్పుడు, సల్లూ తను కాలుస్తున్న సిగరెట్టును అతని చేతి మీద పెట్టి ఆర్పేసి జోకేశాడని కూడా విన్నాం. సల్మాన్ ఇంట్లో ఏదో ఫంక్షనైతే ఐశ్వర్య పాపిడి నిండా సిందూరం పెట్టుకుని వివాహితలాగా కొంగును తల మీదుగా వేసుకుని అక్కడికెళ్లి సల్మాన్ సరసనే కూర్చుందనీ చెప్పుకున్నారు. ఇప్పుడు ఎక్కడి కెళ్లినా స్టేజెక్కితే, తన వెస్ట్ కోటును తీసేసి ముప్ఫయ్యయిదేళ్ల, కండలు తిరిగిన తన శరీరాన్ని ప్రదర్శిస్తూ డాన్సులు చేస్తున్నాడు సల్లూ. జనం పెద్దగా పట్టించుకోకపోయినా అతని భార్య (?) అయిన ఐశ్వర్య మాత్రం కన్నార్పకుండా చూస్తుందట...! జీవితంలో, కెరీర్‌లో సాధించాల్సింది ఇంకా చాలా మిగిలే వుంది కానీ, ఇప్పుడప్పుడే ఈ పెళ్లనే ఊబిలో కూరుకుపోవద్దని అయినవాళ్లు చెవిలో ఇల్లు కట్టుకుని మరీ పోరుతున్నారట ఐశ్‌ను. ఎవరి మాటైనా వినే దశలోనే వుందా ఐశ్?

ఎస్.

అసలు కావేరి అభిప్రాయంలో స్టేటస్ అంటే ఏమిటో మరి! కారు బిల్లు నాలుగువేల రెండొందలు చెల్లించి లోపలికి వచ్చాడు. వస్తూనే చంద్రంతో "చంద్రం నేను వెళ్ళి విజయవాడకు టికెట్స్ బుక్ చేయించుకొని వస్తాను. రాత్రికి ఊరెళ్ళాలి" అన్నాడు.

"అదేంటి మామయ్యా! రెండ్రోజులుండి వెళ్లండి!" అన్నాడు చంద్రం.

"నాకక్కడ ఆఫీస్ వర్కంతా అలాగే ఉండిపోయింది. వెళ్లాలిరా" అన్నాడు మోహన్‌రావు.

సాయంత్రం వేళ రూంలో కావేరి ఒక్కత్తే ఉండటం చూసి అన్నాడు మోహన్‌రావు. "కావేరి! నీకసలు బుద్ధి లేదు. అన్నయ్యకొడుకు అంటూ తెగమురిసిపోయావు. నీ మురిపెం ఖర్చు ముప్ఫైవేలు. వాడెక్కడైనా జేబునుంచి పైసలు తీసి ఖర్చు పెట్టడం చూశావా? నీకు అడ్డు చెప్పేవారు లేరని మితిమీరి పోతున్నావు!"


"ఇందాక చంద్రం దుబాయి నుంచి తెచ్చిన గోల్డ్ చైన్స్, డైమండ్ రింగ్, గోల్డ్‌వాచ్, కొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు చూపెట్టాడండి. వాడికేదో సంబంధం ఫిక్స్ అవుతుందట. ఆ అమ్మాయి కోసం అన్ని కొన్నాడట. వాటిలో ఏదో ఒకటి నాకు గిఫ్ట్‌గా ఇస్తాడనుకుంటున్నానండి!" అంది కావేరీ. (మనసులో గోల్డ్ వాచ్, డైమండ్ రింగ్ మెదిలాయి)

భోజనాలయ్యాక బయల్దేరారు మోహన్‌రావు దంపతులు. వెళ్లేటప్పుడు "అత్తయ్య ఒక్క నిమిషం'ట అంటూ చంద్రం లోపలికెళ్లి ఓ చేత్తో షేవింగ్ క్రీం, ఇంకో చేత్తో ఫారెన్ షాంపూ బాటిల్, ఫెర్‌ఫ్యూమ్ బాటిల్ పట్టుకొచ్చి మామయ్య ఇది మీకు, అత్తయ్య ఇది నీకూ.. అంటూ చేతిలో పెట్టాడు. కావేరీ మొఖంలో కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు. ఎలా వచ్చిందో... వచ్చి ఆటోలో కూలబడింది. దారిలో నోరు విప్పలేదు. కళ్లల్లో నీరు తిరగడం గమనించాడు మోహన్‌రావు. విజయవాడ బస్‌లో కూర్చున్నారు. బస్ వేగంగా బయలుదేరింది.

ఉదయం బస్ దిగగానే "ఏమండి! మీరిట్నించే పార్వతీ వాళ్ల ఊరెళ్లి, తల్లీకొడుకులిద్దరినీ తీసుకురండి. వాళ్లిక్కడే ఉంటారు. సుధాకర్‌కు మనమే ఏదైనా వ్యాపారం పెట్టిద్దాం" అంది కావేరి.

కావేరి మాటలకు ఆశ్చర్యపోయి తరువాత ఆనందంతో అలాగే చూస్తుండిపోయాడు మోహన్‌రావు.

■






# నాకు జీవించాలని వుంది

ప్రపంచాన్ని విపరీతమైన భయాందోళనలకు గురిచేస్తున్న వ్యాధి ఎయిడ్స్. ఎయిడ్స్ అంటే ఓ రాకాసి. భూతం అనే ప్రచారం జరిగింది మొదట. అయినా ప్రయోజనం శూన్యం. నిరక్షరాస్యత అధికంగాగల భారతదేశంలాంటి దేశాలు ఎయిడ్స్‌వ్యాధి విస్తరణ తలచుకొని వణికిపోతున్నాయి. మనిషిలోని రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా నాశనం చేసే వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుంది. దానిని హెచ్ ఐ వి అంటారు. ఈ వైరస్ ద్వారా ఎయిడ్స్ వస్తుంది. మన రాష్ట్రంలో మూడున్నర లక్షలమందికి పైగా ఈ వైరస్‌ను కలిగి వున్నారు. ఎవరు హర్షించినా హర్షించకలేకపోయినా ప్రస్తుతానికి కండోమ్ ఒకటే ఎయిడ్స్ విస్తరణను అడ్డుకోగలదనేది పచ్చి నిజం. పై చిత్రంలో చేతులు బార్ల చాపి నిలుచున్న స్త్రీ హెచ్ ఐ వి బాధితురాలు. పేరు జాహ్నవి గోస్వామి. అస్సామ్ రాష్ట్రానికి చెందిన ఈమెకు 22 సంవత్సరాల వయసులో వివాహమైంది. అప్పటికే ఆమె భర్తకు ఎయిడ్స్ వైరస్ వుంది. అది జాహ్నవిలోకి కూడా ప్రవేశించింది. జాహ్నవి ఓ బిడ్డను ప్రసవించింది. కొంతకాలానికి బిడ్డ, భర్త ఇద్దరూ ఎయిడ్స్‌వ్యాధితో మరణించారు. 26 సంవత్సరాల జాహ్నవి నేనెందుకు చనిపోవాలి? నేనెందుకు భయపడాలి? నాకు బతకాలనే కాంక్ష వుందని కనిపించిన వారందరితో చెబుతోంది. ఎయిడ్స్‌వ్యాధిపై చైతన్యం కలిగించేందుకు 'జాహ్నవి కథ' పేరిట తయారవుతున్న డాక్యుమెంటరీ డ్రామాలో నటిస్తున్న జాహ్నవి గోస్వామి ఎయిడ్స్ ప్రచారం చేయడమే నా లక్ష్యమని అంటోంది. ప్రభుత్వాల ప్రచారమొకటే కాకుండా కళలు కూడా ఈ వ్యాధి వ్యతిరేక ప్రచారంలో తగిన పాత్ర పోషించాలంటున్న ఆమె లోకానికి విధివంచితురాలిగా కాదు సాహసిగా, బాధ్యతాయుత పౌరురాలిగా కనిపిస్తోంది.

- చెమికల